క్లుప్తంగా

కరాటేతో ఆత్మరక్షణ



జడ్చర్ల టౌన్: కరాటే విపత్కర పరిస్థితుల నుంచి బయట పడేందుకు ఆత్మరక్షణగా ఉపయోగపడుతుందని వల్లూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కవిత అన్నారు. రెండు నెలలుగా కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాస్టర్లు జాకీర్, ఇలియాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని పాలకొండకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మూస మహేష్ మృతి చెందాడు. పార్టీ బీమా ద్వారా వచ్చిన రూ.2లక్షల చెక్కును మృతుడి భార్య శాంతమ్మకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మూస నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడి పని చేయాలి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. కష్టపడి పని చేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో స్థానిక అశోక్ టాకీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఐదేళ్లుగా చలి వేంద్రాన్ని నిర్వహిస్తున్న వారిని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో సీమనరేందర్, రమేష్, రామచంద్రయ్య, నారాయణ, రాజశేఖర్‌గౌడ్, సతీష్, ఈశ్వర్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పాడిరైతుకు ఆర్థికసాయం

భూత్పూర్: మండలంలోని పోతులమడుగు చెందిన పాడి రైతు బొజ్జయ్యకు శుక్రవారం హెరిటేజ్ డెయిరీ నుంచి రూ.1.50లక్షల చెక్కును హెడ్ రామ్మోహన్‌రావు అందజేశారు. రైతు బొజ్జయ్యకు మూడు నెలల క్రితం ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో హెరిటేజ్ ద్వారా బీమా సౌకర్యం నగదు అందించినట్లు వారు తెలిపారు.

అన్నివర్గాల సంతోషమే ధ్యేయం



షేక్‌పల్లిలో తోఫాను అందిస్తున్న నాయకులు



జిల్లా కేంద్రంలో రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను అందజేస్తున్న చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్



శాఖాపూర్‌లో..

స్టేషన్ మహబూబ్‌నగర్: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని షాసాబ్‌గుట్టలో రంజాన్ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన గిఫ్ట్ ప్యాకెట్లను శుక్రవారం నిరుపేద మైనార్టీలకు అందజేశారు. చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలుచేయని విధంగా మైనార్టీల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. సెక్యూలర్ ప్రభుత్వమని, అన్ని వర్గాలకు సమప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రహెమానియా ఈద్గాను పరిశీలించారు.

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని కోటకదిరలో ముస్లింలకు రంజాన్ పండుగ కానుకలను పంపిణీ చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మల్లు రమ్య కానుకలను అందజేశారు.

మహమ్మదాబాద్: మండలంలోని షేక్‌పల్లి, జూలపల్లిలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. నిరుపేదలు సైతం పండుగను సంతోషంగా చేసుకునేలా ప్రభుత్వం తోఫా అందించడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు.

అడ్డాకుల: మండలంలోని శాఖాపూర్‌లో శుక్రవారం స్థానిక మసీదు వద్ద సర్పంచ్ జయన్నగౌడ్ పంపిణీ చేశారు. పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలనే ప్రభుత్వం కానుకలను పంపిణీ చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఖలీల్‌పాష, విష్ణువర్ధన్‌రెడ్డి, వకీల్ పాష, బురానోద్దిన్, హమీద్, ఖాదర్, మైబు, జాహంగీర్, అమీర్, గౌస్, నసీర్ పాల్గొన్నారు.

బాలానగర్: మండలంలోని మోతీఘణాపూర్‌లో 50 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్‌తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, షమీమ్, రఫీక్, మైబు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: మండలంలోని అప్పంపల్లిలో పేద ముస్లింలకు ప్రభుత్వం అందించే రంజాన్ తోఫాను ఎంపీటీసీ మనోహర్‌రెడ్డి శుక్రవారం అందించారు.

గెలుపు దిశగా పని చేయాలి



జడ్చర్లలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

పాలమూరు: పార్టీని రాష్ట్రంలో అధికారం చేపట్టే దిశగా క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ పార్లమెంట్ ప్రభారి చంద్రశేఖర్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ కన్వీనర్లతో పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు.

నిరుద్యోగ మార్చ్ జయప్రదం చేద్దాం

జడ్చర్ల టౌన్: ఈనెల 25న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరుద్యోగమార్చ్‌ను జయప్రదం చేద్దామని పార్లమెంట్ ప్రభారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిరుద్యోగ మార్చ్‌కు సంబంధించిన కరపత్రాలను స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుమ్మరి రాజు, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, అనంతకిషన్, శ్రీనాథ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మిడ్జిల్: జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.

దళితుల అభ్యున్నతికి కృషి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

గండేడ్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. దళితులకు ఆర్థిక చేయూతనందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రూ.10లక్షలతో యూనిట్ అందిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన వసతులను, అవకాశాలను సద్వినియోగం చేసుకుని దళితులు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక మసీద్‌లో ముస్లింలకు రంజాన్ తోఫా అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ చంద్రకళ, పెంట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడలేదు..

తాను బీఆర్‌ఎస్‌ను వీడలేదని, కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని కంచన్‌పల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు బొజ్జ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కంచన్‌పల్లి సర్పంచ్ అంజిలయ్యలతో కలిసి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. తాను ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తండ్రి హరీశ్వర్‌రెడ్డి కాలం నుంచి కూడా వారి వెంటే ఉంటూ వచ్చామన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు ఆందోళన



నవాబుపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న వీఓఏలు

జడ్చర్ల: ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరవధిక ఆందోళనలు చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వీఓఏలకు వేతనాలను పెంచాలని, గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నవాబుపేట: వీఓఏల సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరింది. వారు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం వెంటనే డిమాండ్లు నెరవేర్చి న్యాయం చేయాలని కోరారు. కనీస వేతనం రూ.25 వేలు అందించాలని, బీమా సౌకర్యంతో పాటు అన్ని రకాల సదుపాయలు కల్పించాలని వారు కోరారు. ఆందోళనలో నాగేష్, ముస్తఫా, అనిత, ఆంజనేయులు, సాయిలు, రాములు, జయమ్మ, భీమయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీకి ఆహ్వానం



స్టేషన్ మహబూబ్‌నగర్: పాలమూరు రెడ్డిసేవా సమితి 21వ వార్షికోత్సవానికి శుక్రవారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని ఆహ్వానించారు. ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి, కోశాధికారి రాజేందర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పనులను నిలిపి వేయాలని వినతి

చిన్నచింతకుంట: మండలంలోని మద్దూర్ చెరువులో అక్రమంగా చేపట్టిన కాల్వపనులను నిలివేయాలని మద్దూర్, చిన్నచింతకుంట మత్స్య కార్మిక సంఘం నాయకులు శుక్రవారం తహసీల్దార్ సువర్ణరాజుకు వినతిపత్రం అందజేశారు. అంజన్న, మత్స్య కార్మిక సంఘం నాయకులు ఉన్నారు.

ఫిల్టర్ ఇసుక దందాను అడ్డుకోండి

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని కోటకదిర వాగులో ఫిల్టర్ ఇసుక దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రైతులతో కలిసి ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని మన పాలమూరు అభివృద్ధి ఫోరం అధినేత మున్నూరు రవి స్పష్టం చేశారు. కృత్రిమ పద్ధతిలో ఇసుకను తయారు చేసి అక్రమార్కులు కోటకదిర వాగులో చెక్‌డ్యాంను ధ్వంసం చేయడం వల్ల వందెకరాలకు సాగునీరు పారే అవకాశాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. శుక్రవారం వాగులో అక్రమంగా ఇసుకను తయారు చేస్తున్న కేంద్రాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రాజుగౌడ్, బీజేపీ కార్యవర్గ సభ్యుడు జాం శ్రీనివాస్‌యాదవ్‌లతో పాటు రైతులతో కలిసి పరిశీలించారు.

ముస్తాబైన మసీద్‌లు



విద్యుద్దీపాల అలంకరణలో జడ్చర్ల మసీదు

జడ్చర్ల టౌన్: రంజాన్‌ను పురస్కరించుకుని పట్టణంలోని అన్ని మసీదులు సిద్ధమయ్యాయి. శనివారం ఈద్ ఉల్ ఫితర్ ఉండటంతో బాదేపల్లి, జడ్చర్ల ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోని ఈద్గాలు ప్రార్థనలకోసం ముస్తాబు చేశారు. ఈద్గాలను పెయింటింగ్ వేసి ప్రార్థనలకు సిద్ధం చేశారు. అలాగే నసురుల్లాబాద్, గంగాపూర్, లింగంపేటలో ఉన్న ఈద్గాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణంలోని జామే మసీదు, మదీనా మసీదు, దారుల్ ఉలుం మసీదులు విద్యుద్దీపాలతో అలంకరించారు.



మోడల్ ఎంసెట్ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, ప్రశాంత్ కోరారు. వీటికి సంబంధించి శుక్రవారం స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మోడల్ ఎంసెట్ పరీక్షలు ఆన్‌లైన్‌లో కొనసాగుతాయన్నారు. నీట్ పరీక్ష మాత్రమే ఆఫ్‌లైన్‌లో ధర్మాపూర్‌లోని జేపీఎన్‌సీఈలో ఉంటుందని తెలిపారు. వీటిని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9948241926, 9705985813, 8143201326 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

కొనసాగుతున్న ‘కంటి వెలుగు’



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో ‘కంటి వెలుగు’ కొనసాగుతోంది. శుక్రవారం 9కేంద్రాల్లో 1,490 మందికి వైద్య పరీక్షలు చేశారు. 138 మందికి రీడింగ్ గ్లాసెస్, 154 మందికి ప్రిస్కిప్షన్ అద్దాలు అందజేశారు. ఇప్పటివరకు 88,153 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 12,662 మందికి రీడింగ్ గ్లాసెస్, 8,261 మందికి ప్రిస్కిప్షన్ అద్దాలు ఇచ్చారు.

వాటర్‌ట్యాంక్ వితరణ

స్టేషన్ మహబూబ్‌నగర్: వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పరిమళగిరిలోని రాఘవేంద్ర స్వామి దేవాలయానికి శుక్రవారం 2వేల లీటర్ల సామర్థ్యంగల వాటర్‌ట్యాంక్‌ను అందజేశారు. వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రాఘవేందర్ ట్యాంక్‌ను అర్చకులకు అందజేశారు. చంద్రశేఖర్, శ్రీదేవి, రాధిక, లావణ్య, రాంచంద్రయ్య, హన్మంతు, రాధ, జయసుధ, ఉమాదేవి పాల్గొన్నారు.

దాడి కేసులో వ్యక్తి రిమాండ్

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లిలో వారం రోజుల క్రితం వైఎస్ ఎంపీపీ తిరుపతమ్మ భర్త రవిందర్‌గౌడ్‌పై దాడి జరిగింది. అదే గ్రామానికి చెందిన సురేష్ ఇంటి నిర్మాణ స్థలం విషయంలో దాడి చేయగా, ఆయనను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రామ్‌లాల్‌నాయక్ తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

జడ్చర్ల: దుందుబీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను గురువారం రాత్రి పట్టుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం చట్టరీత్యానేరమన్నారు.

గుండెపోటుతో టెక్నికల్ అసిస్టెంట్ మృతి

దేవరకద్ర: మండల పరిషత్ కార్యాలయంలోని ఉపాధి హామి విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేసే మల్లికార్జున్ (42) గుండెపోటుతో మృతి చెందారు. జిల్లా కేంద్రంలోని ఆయన ఇంటిలోనే శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఎంపీపీ రమాదేవి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఓ రవిప్రకాష్, పలువురు అధికారులు ఆయనకు నివాళులు అర్పించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ

జడ్చర్ల టౌన్: ఈనెల 30లోగా ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించిన వారికి 5శాతం రాయితీ ఇవ్వనున్నట్లు కమిషనర్ మహమూద్‌షేక్ తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గతేడాదికి సంబంధించిన బకాయిలు ఉంటే వెంటనే చెల్లించి సహకరించాలని కోరారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

బాలానగర్: మండల కేంద్రంలలోని ఎస్సీ కాలనీలో శుద్దిజలం అందించేందుకు సర్పంచ్ విజయలక్ష్మి భర్త తిరుపతి సొంత ఖర్చుతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకూడదనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా రాములుయాదవ్



స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీ అనుబంధకార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన రాములు యాదవ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఆలిండియా ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు సందీప్‌రెడ్డి ఈయనకు నియామకపత్రం అందించారు. శుక్రవారం రాములుయాదవ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా తన నియమకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఐఎన్‌టీయూసీని మరింతగా పటిష్టం చేస్తామని అన్నారు.

ఆళ్లగడ్డలో విగ్రహాల పరిశీలన

భూత్పూర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆళ్లగడ్డలో విగ్రహాలను శుక్రవారం పోతులమడుగు గ్రామస్తులు పరిశీలించారు. మండలంలోని పోతులమడుగులో కొత్తగా దేవాలయ నిర్మాణం చేపట్టారు. కోట మైసమ్మ (పెద్దమ్మతల్లి), కర్రెమ్మ, ఊరడమ్మ విగ్రహాలు ఆళ్లగడ్డలో తయారు చేయించారు. గ్రామస్తుల వెంట జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్ చందర్ తదితరులు ఉన్నారు.

గొడుగులు, చెప్పుల పంపిణీ

బాలానగర్: మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన మండల ప్రజలకు డిప్యూటీ తహసీల్దార్ దేవేందర్ గొడుగులు, చెప్పులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తన కుమారుడు దివంగత అక్షయ్ కుమార్ జ్ఞాపకార్థంగా పేద ప్రజలకు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డాకుల: మండలంలోని చిన్నమునుగల్‌ఛేడ్ చెందిన అలివేలమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని తెలిపారు. అదేవిధంగా పెద్దమునుగల్‌ఛేడ్ చెందిన మోడల సత్యన్నకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రయ్య, శ్రీరాములుసాగర్, శ్రీనివాస్‌గౌడ్, పుట్టరాజు, రాముగౌడ్, తిరుపతయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ



మిడ్జిల్: మండలంలోని కంచన్‌పల్లిలో మండల పరిషత్ నిధులతో పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ సుదర్శన్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్తర్ బేగం, ఎంపీటీసీ శంకరయ్య, నర్సింహులు, రఫీక్, శేఖర్ పాల్గొన్నారు.

సోదరభావానికి ప్రతీకగా పండుగలు



సాయి రతన్‌ను సన్మానిస్తున్న ముస్లింలు, వార్డు పెద్దలు

స్టేషన్ మహబూబ్‌నగర్: మున్సిపాలిటీలోని చిన్నదర్పల్లి రెవెన్యూ వార్డు మసీద్‌లో శుక్రవారం సాయంత్రం కేపీసీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ మదిరాజ్ సాయి రతన్ ముస్లింలకు ఇఫ్తారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మతపెద్ద ప్రత్యేక దువా చేశారు. సాయి రతన్ మాట్లాడుతూ పండుగలు సోదరభావానికి ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. అనంతరం ఆయనను ముస్లింలు, వార్డు పెద్దలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ లతశ్రీ, మసీద్ కమిటీ అధ్యక్షుడు వహీద్ నిసార్, లక్ష్మణ్, గడ్డం బుచ్చన్న, లక్ష్మణ్, జానిమియా, మన్నన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: కులమతాలకు అతీతంగా మెలగాలని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్పంచ్ విజయలక్ష్మి ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో ఆయన పాల్గొన్నారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మైనార్టీలకు కాంగ్రెస్ భరోసా

నవాబుపేట: మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి అండగా ఉంటుందని జిల్లా అధికార ప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్నవారికి పండ్లు అందించి దీక్ష విరమింప జేశారు. అనంతరం వారికి విందు ఇచ్చారు. కార్యక్రమాల్లో బాబర్, రాములు నాయక్, తులసీరాంనాయక్, నర్సింహులు, డాక్టర్ మీనాక్షి, కుమార్ పాల్గొన్నారు.